# 6

# పిల్లలను పెంచడంలో దేవుని నేర్పైన ఏర్పాటు

**మూల వాక్యం:** ద్వితీయోపదేశకాండము 6:4-9.

నేడు తలిదండ్రులుగా ఉండడం ఎంత సవాలుతో కూడినదో! దేవుని సహాయం లేకుండ, ఆ పని బహు భారంగా ఉండవచ్చు. మన పిల్లలను శిష్యులుగా చేయడంలో తల్లి దండ్రులు దేవునితో జతపనివారైయుండాలి.[1]

అనేక సంవత్సరాల క్రిందట, మరొక తలిదండ్రుల గుంపు మహా గొప్ప సవాలును ఎదుర్కొన్నారు: తాము నెట్టబడిన అన్య సమాజంతో తమ పిల్లలను పెంచుకునే సవాలు చేయబడ్డారు. ఇశ్రాయేలీయులు కనాను అంచులో ఉన్నారు. అది "వాగ్దాన భూమి," కాని ఆ దేశం యొక్క కొన్ని కోణాలు వృద్ధికి రాలేనివిగా కన్పిస్తున్నాయి. దర్శించడానికి నీ కుటుంబానికి ఒక స్థలాన్ని కోరుకొనడంలో, కనాను నీ మొదటి కోర్కైయెయుండదు. చుట్టునున్న దేశాలు క్షీణించునవై, చెడు నడతగలవై, భక్తిహీనమైనవైయున్నాయి.

మోషే సమూహాన్ని ఎదుర్కొన్నప్పుడు, పరిస్థితి తీవ్రంగా ఉండియుండవచ్చు. ఒక తరమువారు అరణ్యములో రాలిపోనేపోయారు. అది మరల సంభవించవచ్చు. వారు ఏమి ఎరగాలో, వారు ఏమి విశ్వసించాలో, ఏమి జరిగించాలో మోషే జనులకు గుర్తు చేశాడు. అతని రివ్యూ ద్వితీయోపదేశకాండమందు కన్పిస్తుంది.[2] అతని సందేశం ఈ మాటల్లో సంగ్రహం చేయవచ్చు: "ఈ దేశ జనుల జీవిత విధానంతో మీరు కట్టబడకండి."

ద్వితీయోపదేశకాండము 6:4-9లోని ఆదేశానికి ఉన్న సెట్టింగ్ అది:

> ఇశ్రాయేలూ వినుము. మన దేవుడైన యెహోవా అద్వితీయుడగు యెహోవా. నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణశక్తితోను నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను. నేడు నేను నీకాజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయములో ఉండవలెను. నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపజేసి, నీ యింట కూర్చుండునప్పుడును త్రోవను నడుచునప్పుడును పండుకొనునప్పుడును లేచునప్పుడును వాటినిగూర్చి మాటలాడ వలెను; సూచనగా వాటిని నీ చేతికి కట్టుకొనవలెను. అవి నీ కన్నుల నడుమ బాసికమువలె ఉండవలెను. నీ యింటి ద్వారబంధములమీదను నీ గవునుల మీదను వాటిని వ్రాయవలెను.

యూదులకు ఈ లేఖన భాగం అతి ముఖ్యమైన భాగాల్లో ఒకటైయెయుంది. ఈ ఆరంభ వచనం షేమ అని పిలువబడింది. ఎందుకంటె 4వ వచననపు మొదటి మాట *shema* అంటే, "వినుము" అని అర్థం. కాలం గడిచిపోగా, Shema అనేది 9వ వచనంవరకు

పెంచబడింది, కొన్నిసార్లు దానికి సంబంధిత రెఫరెన్సులు చేర్చబడ్డాయి. ఈ భాగము ఆరాధనకు పిలుపుగా, యుద్ధానికి పిలుపుగా, యూదుని మరణ కాలపు ప్రార్థనగా మారిపోయింది. అది యూదా మతానికి కేంద్రమయ్యింది, ఏకేశ్వర వాదానికి సుప్రసిద్ధమైన ప్రతిపాదనగా, ఆ ఒక్క దేవునికి మానవ సంబంధంగా మారిపోయింది. అవే భావనలు క్రైస్తవ్యానికి కేంద్రమయ్యాయి (మత్తయి 22:36-38).

ఈ లేఖన భాగాన్ని మనం చదువుచుండగా, అది ఆ నాటికిని నేటికిని తలి దండ్రులకును (ముత్తవ్వలకును; 2 వ.) – సవాలుగా నిలిచియున్నదనే వాస్తవంనుండి దృష్టిని పోగొట్టుకోకూడదు – దేశమంతటికి గాని లేక మత నాయకులకును, ఉపదేశకులకును అది సవాలు కాదు. భావి తరాలవారికి ఉపదేశించడానికి *కుటుంబము* దేవుని ప్రాథమిక ఏజెంటైయుంది.

ఈ వరుసలో వివాహానికిని, కుటుంబానికిని దేవుని ఏర్పాట్లను మనం నొక్కి చెప్పుతున్నాం. ఈ పాఠం తరువాత పాఠం పిల్లలను పెంచడం మీద ఉంటాయి. ద్వితీయోపదేశకాండము 6:4-9ని సన్నిహితంగా చూడబోతాం. "పిల్లలను పెంచడంలో దేవుని నేర్పైన ఏర్పాటు" అని దాన్ని మనం పిలుస్తాం.[3]

## దాన్ని నమ్ము (6:4-6)

బిడ్డలను పెంచడంలో ఆత్మసంబంధమైన ప్రాముఖ్యం నొక్కి చెప్పబడింది కాని భౌతికమైనదాని మీద నొక్కి చెప్పదు: "నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణశక్తితోను నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను" (5 వ.). పైగా, తలిదండ్రులు ఏవిధంగా ఉండాలో దానితో పిల్లలను పెంచడం ఆరంభమయ్యింది: "నేడు నేను నీకాజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయములో ఉండవలెను" (6 వ.).

*మంచిగా పిల్లలను పెంచడానికి తాళపు చెవి సరియైన వ్యక్తిగా ఉండడానికి సరియైన టెక్నిక్ నేర్చుకొనడం కాదు.* పిల్లలను పెంచడం గూర్చిన క్లాసుకు నేను పరిశోధన చేస్తూ ఉండగా, నేను ఈ క్రింది మాటలను కాగితం మీద వ్రాస్తున్నాను: "పిల్లలను మంచిగా పెంచడం నిత్య నడవడికలోనుండి పుట్టుకొస్తుంది"; "అది మనకు సంభవించే వరకు మన ద్వారా ఏమియు జరుగదు"; "కబుర్లు చెప్పేవారు మంచి తలిదండ్రులై యుండలేరు." ప్రభావితమైన తలిదండ్రులైయుండాలంటే, మనం యథార్థంగా ఉండాలి, "ప్రామాణికంగా." మన పిల్లలను సరియైన పంథాలో ప్రభావితం చేయాలంటే, మనం ఏమైయుండాలో మనం అది అయ్యుండాలి.

మూల వాక్యము తలిదండ్రుల వద్దనుండి రెండు అవసరతలను నొక్కి చెప్పుతోంది: మొదటిది, మన వ్యక్తిత్వమంతటితో మనం దేవుని ప్రేమించాలి (5 వ.): మన పూర్ణ హృదయంతో మనం ఆయన్ను ప్రేమించాలి (మన ఉద్వేగాలు, మనస్సులతో), మన పూర్ణాత్మతో (మన జీవితాలు, మన ఉనికి) మన పూర్ణశక్తితో (మన బలము, కార్యకలాపాలు). రెండవది, మనం మన పిల్లలకు దాన్ని అభ్యసింపజేయాలి, దేవుని వాక్యము మన హృదయాల "లో" మన హృదయముల "మీద" ఉండాలి (6 వ.). "నేడు

నేను నీకు ఆజ్ఞాపించు మాటలు నీ హృదయములో ఉండవలెను" "And these words, which I command thee this day, shall be in thine heart" అని KJV అంది (6 వ.). మన హృదయాల్లో దేవుని వాక్యము ఉండాలంటే, మనం దాన్ని చదవాలి, పఠించాలి. ధ్యానించాలి, కంఠత చేయాలి, అది మన జీవితాల్లో భాగంగా చేసికోవాలి. "these words, ... shall be *on* your heart" అని NASB అంది. ఏదైనా మన హృదయాల "మీద" ఉండాలంటే, అది మనకు అతిగా ముఖ్యమైనదని అర్థం. వాక్యము పట్లగల మన వైఖరివల్లను, దానిని వల్లించడంవల్లను మనం తగినంతగా ఉపదేశిస్తాం.

## దాన్ని ఉపదేశించు (6:7)

ప్రతి తల్లి/తండ్రికి 7వ వచనం తమ సవాలును కొనసాగిస్తుంది: "[దేవునిచే ఆజ్ఞాపింపబడిన మాటలు] నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపజేసి, నీ యింట కూర్చుండునప్పుడును త్రోవను నడుచునప్పుడును పండుకొనునప్పుడును లేచునప్పుడును వాటిని గూర్చి మాటలాడవలెను."

దేవుని గూర్చియు ఆయన మార్గములను గూర్చియు మన పిల్లలకు దానంతట అదే తెలియదు; అది ఉపదేశింపబడాలి. మన చుట్టునున్న లోకంలోని అనేక సంగతులను మన పిల్లలు బోధింపబడాలి: అగ్ని కాలుతుంది, గాజు పగిలిపోతుంది, భూమిలోనుండి పెరికివేయబడిన మొక్కలు చస్తాయి. వారు దేవుని గూర్చిన సత్యాన్ని కూడ నేర్పించబడవలసియుంటారు.

మన పిల్లలకు మనం "శ్రద్ధగా" నేర్పించవలసియుందని మన మూల వాక్యము ఆదేశిస్తుంది. ఈ లేఖన భాగం అక్షరార్థంగా తర్జుమా చేయాలంటే, "వాటిని నీ పిల్లల కొరకు పొదును పెడతావు." దేవుని వాక్యము పదును పెట్టినట్టు – వారి మనస్సులను – తేటగా చేయాలి; దాని సత్యాలతో వారి ఆత్మలు పొడవబడవలసియుంటుంది (హెబ్రీయులకు 4:12; అపొస్తలుల కార్యములు 2:37 చూడు). హృదయపూర్వకంగాని ప్రయాస దీన్ని సాధించలేదు. మన పిల్లల మనస్సులను, హృదయాలను లోకం పట్టుకోవాలని అత్యధికంగా పూనుకున్నది. మన ఉపదేశంలో అంతకంటె అధికంగా ప్రయత్నం చేయవలసినవారమైయున్నాం.

తలిదండ్రులుగా, మన పిల్లల యొక్క బైబిలు జ్ఞానము అధికంగా చేయడానికి గాను ప్రతి మూలాన్ని మనం అవకాశంగా తీసికోవాలి. ప్రతి బైబిలు తరగతికి, ప్రతి ఆరాధనా కార్యక్రమానికి, ప్రతి క్రైస్తవ యౌవనుల కార్య కలాపానికి హాజరయ్యేలా మనం చూడాలి.[4] వ్యక్తిగతంగా మనం చేసే ఉపదేశానికి యివి కేవలం సహకారాలు మాత్రమే. అనుదిన కుటుంబ డివోషనల్‌గా ఉండడంవలన మనం ఉపదేశం చేయవచ్చు. ప్రత్యేకమైన కుటుంబ రాత్రులను వారానికి ఒకసారి ఏర్పాటు చేసికోవచ్చు.[5]

ఏదియెలాగున్నా, మన మూల వాక్యంలోని ఎంఫసిస్ ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు సంబంధించింది కాదు, అన్నివేళల ఉపదేశించడమైయుంది. 7వ వచనం యిలా అంటుంది, "... నీ యింట కూర్చుండునప్పుడును త్రోవను నడుచునప్పుడును పండుకొను

నప్పుడును వాటిని గూర్చి మాటలాడవలెను.” “నీ యింట కూర్చుండునప్పుడు” అనేదానిలో భోజన సమయం చేర్చబడుతుంది. (భోజన సమయం ఉపదేశించడానికి గొప్ప సమయం ఎందుకంటె బంధింపబడిన శ్రోతలు దొరుకుతారు. అందులో పిల్లలు వెళ్లిపోలేనంతగా ఆకలిగొనియుంటారు!)[6]

“త్రోవను నడుచునప్పుడు” ఉపదేశించాలని మన మూల వాక్యము పలుకుతుంది. ఆ దినాల్లో కుటుంబాలు తరచుగా దూరపు స్థలాలకు నడిచిపోతుండేవారు. కొన్ని కుటుంబాలు యింకను కలిసి నడుస్తూ ఉంటారు. ఉపదేశించడానికి అది ఆదర్శమైన సమయమైయుంటుంది. మన ప్రయాణం నడకతోనే చేస్తామో లేక కారులోనే పోతామో, లేక మరో విధానంలో పయనిస్తామో, మన ప్రయాణ సమయం మన విశ్వాసానికి సమయం కావచ్చు లేక నరాలు తెగిపోయేలాటి సమయమే కావచ్చు.[7]

ఉపదేశించడానికి మరొక ఆలోచన చేయవలసి వస్తుంది: “త్రోవను నడుచునప్పుడు”: ఆచరణ యోగ్యమైన విశ్వాసాన్ని మనం వ్యక్తపరచే ప్రయాణాలలో మనం మన పిల్లలను తోడుకొని పోవాలి – రోగులకు ఆహారం తీసికొని వెళ్లేటప్పుడు, ఆస్పత్రులకు వెళ్లేటప్పుడు, చనిపోయినవారి యిండ్లను దర్శించినప్పుడు.

“పండుకొనునప్పుడు” అనేది పడక సమయమైయుంటుంది. పడక సమయము అనేకమంది పిల్లలకు చాలా ప్రత్యేకమైన సమయమైయుంటుంది. రోజులో ఆ సమయమందు ఉపదేశానికిని చర్చకును వారు తెరువబడినవారై ఉంటారు. అది “సాధువైన క్షణమై” ఉండవచ్చు.[8]

చివరిగా, “లేచునప్పుడు” ఉదయ కాలంలో, ఉదయ భోజన కాలంలో – తమ పిల్లలకు ఉపదేశం చేయడానికి తలిదండ్రులు సవాలు చేయబడ్డారు. అనుదినము ఎలా ప్రారంభించాలో ఉపదేశించడానికి యిది ఆదర్శమైన సమయమై ఉంటుంది.

ద్వితీయోపదేశకాండము 6:4–9లోని సూత్రమేమంటే, తలిదండ్రులు తమ పిల్లలకు ఏ సమయంలోనైనా మరియు అన్నివేళల ఉపదేశించాలి:[9] మన హృదయాల్లో ఉన్న విశ్వాస ప్రేమలు మన పిల్లలతో పంచుకొనడానికి వీలైన ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకోవాలి. “మతము,” “పని,” “ఆట,” వగైరాలుగా, విభాగాలుగా మన జీవితాన్ని కంపార్ట్మెంటలైజ్ చేయకూడదు; మన ఉపదేశం “దైనిక జీవితపు కట్టడంలోనికి అల్లిక చేయబడినదైయుండాలి.” ఏ క్షణమైనా, ఏ సంఘటనయైనా, ఏ స్థలమైనా మన విశ్వాసాన్ని పంచుకునే అవకాశాన్ని ప్రసాదిస్తుంది: ఒక ఇంద్రధనుస్సు, నిర్ణయించుకునే సమయం, సమాజంలో ఒక జననం, ఒక మరణం ఏదైనా అవకాశమైయుండవచ్చు. తన కుటుంబాన్ని అతడు తిరిగి ఆరంభించినట్టయితే, తన పిల్లలతో దేవుని ఎక్కువ సన్నిహితంగా పంచుకో వెదుకుతానని John M. Drescher అన్నాడు.

> సూర్యాస్తమయమందు అనుదినం అరగంటసేపు, ఆయన కోరుకున్న రంగులతో దేవుడు ఎలా చిత్రించి ఫ్రేమ్ చేస్తాడో నేను నా బిడ్డతోపాటు గమనిస్తా. ... సాయంకాలపు చెమ్మలో పచ్చదనం అనే చల్లని ద్రవంలో ప్రతి ఆకును దేవుడు ఎలా ముంచి తీశాడో దాన్ని గమనించడానికి నేను సమయం తీసికొంటాను. నక్షత్రాలలో దేవుడు ఆకాశాన్ని వెలిగిస్తాడో (రాత్రులందు) చీకటి సమయంలో కనబడునట్లు లోకాన్ని ఆయన ఎలా

> తిరిగి సృష్టించుతాడో నేను నా బిడ్డతోపాటు గమనిస్తా. మరొక నూతన దినంకొరకు సమస్త సృష్టిని సిద్ధం చేస్తాడు. ...
>
> తరువాత మేము నాచుతో పెయింట్ చేయబడిన బండలను చూస్తాం, మా తండ్రి పక్షుల పాటలను మేము వింటాం. ... సెలయేరు ప్రక్కను నడవడానికి ఎక్కువ సమయాన్ని తీసికో చూస్తాను నా తండ్రి పుష్పాలను కోసికొని తన సృష్టిలోని చిన్నవాటిలోను, పెద్దవాటిలోను మహా సృష్టికర్తను చూడ వెదకుతాను. ... వేసవి కాలంలో పడక సంచులను తీసికొని వెళ్లి, నాతోపాటు దేవుని ఆకాశం క్రింద నేను నా కుటుంబంతో పాటు పండుకొని నక్షత్రాల పలుకులను, ప్రకృతి శబ్దాలను వింటాను. నేను నా బిడ్డకు షెల్ఫ్‌లు, డ్రాయర్స్ ఏర్పాటు చేస్తాను అందులో వాడు ట్రోఫీలను, ఏరుకున్నవాటిని పెట్టుకునేలా.[10]

మనం మన పిల్లలతో ఉన్నప్పుడు, "ఉపదేశపు క్షణాలకొరకు" మనం చూడవలసి ఉంటుంది. "నేర్చుకునే సూత్రాలనబడేవాటిలో" "సంసిద్ధ సూత్రం ఒకటి." ఈ "సూత్రం" ఏమంటుందంటే, ఉపదేశించడానికి మనం సిద్ధపడినప్పటికంటె అనంతంగా బిడ్డ నేర్చుకుంటాడు. ఆలాటి "ఉపదేశింపదగిన క్షణాన్ని" గూర్చి Bruce Narramore యిలా రాశాడు:

> కొన్ని సంవత్సరాల క్రిందట నేను నా కుమారుడు తోటలో పని చేస్తున్నాం.
>
> "దేవుడు కలుపును చేశాడా డాడీ?" అని డిక్కీ ఆశ్చర్యంతో అడిగాడు.
>
> నేను నా పనిలో ముందుకు వెళ్లడానికి వేగంగా జవాబు చెప్ప మొదలుపెట్టాను, కాని ఆత్మసంబంధమైన పాఠం చెప్పడానికి అది అవకాశమని నేను గ్రహించాను.
>
> కలుపు తీసే పరికరాన్ని క్రింద పెట్టి యిలా చెప్పాను: "డిక్కీ, నీకు ఆదాము హవ్వలను గూర్చి తెలుసు గదా! భూమిమీద నివసించినవారందరిలో వారే మొదటివారు. కలుపు మొక్కలు లేని రమ్యమైన తోటలో దేవుడు వారిని ఉంచాడు. అప్పుడు, ఒకనాడు దుష్టత్వం వచ్చింది, అది సర్పంలా కన్పించింది. దేవునికి అవిధేయులు కమ్మని వాడు వారికి చెప్పాడు. దేవుడు తిన వద్దని ఆజ్ఞాపించిన ఫలాని పండ్లు తినమని వాడు వారికి చెప్పాడు. అప్పుడు ఏమి జరిగిందో తెలుసా? వారు వాటిని తిన్నారు. అప్పటినుండి లోకానికి సమస్యలు రానారంభించాయి. ఆదాము హవ్వలు దేవునికి అవిధేయులైన తరువాత, కలుపు మొక్కలు ఎదుగనారంభించాయి. తమ అందమైన తోట వారు విడిచి వారు పనికి వెళ్లవలసి వచ్చింది."
>
> "అది అవమానకరమయ్యింది కదా?" అని తీక్షణమైన చూపుతో డిక్కీ బదులిచ్చాడు.[11]

మనం మన పిల్లల ఆసక్తిని రేప ప్రయత్నించవచ్చు. కాని ఆ "ఉపదేశింపబడే క్షణాలు" ఎప్పుడు వస్తాయో మనం ఎల్లవేళలా ముందుగా చెప్పలేం – ఆ క్షణాలు మన పిల్లలు ప్రశ్నలు అడిగినప్పుడు, వారు నేర్చుకోవాలని ఆత్రుతగాను, శ్రద్ధగాను ఉన్నప్పుడు వస్తాయి. పిల్లలకు తలిదండ్రులు *లభ్యమైయుండడానికి* యిది ఒక ముఖ్యమైన కారణమైయుంది.

చిన్నతనంనుండే పిల్లలకు చదువు నేర్పించడం ముఖ్యమైన విషయమై ఉంది. జంతువులు, పక్షులలో "ముద్రించటం" అనే సాధారణమైన సంభవం కలుగుతుందని శాస్త్రవేత్తలు అంటారు. చిన్న పశువులు లేక పక్షులు పుట్టినవెంటనే తమ సమీపంలో కదలాడే లేక చూచే తొలి జీవులను అంటిపెట్టుకొని ఉంటాయట. (వాటిలో "గాఢ

ముద్ర" కలిగి ఉంటాయి). సాధారణంగా, అది తల్లియైయుంటుంది, కాని అది మరొకటి కూడ కావచ్చు: అది మనిషియైయుండవచ్చు లేదా తీగమీద లాగబడిన మరి ఏదైనా అయ్యుండవచ్చు. జన్మ తరువాత మొదటి కొద్ది క్షణాలలో[12] ఈ "యింప్రింటింగ్" జరుగుతుంది. ఆ తరువాత ఆ అవకాశం శాశ్వతంగా పోతుంది. ఆ విధంగానే, సాధ్యమైనంత త్వరలో మన పిల్లలకు ఉపదేశించడం ఆరంభించకపోతే, "ఎదిగే వయస్సులో" – ఆ అవకాశం శాశ్వతంగా పోగొట్టుకొనవచ్చు.

మనం వారికి నేర్పించే కొన్ని వాస్తవాలను మన పిల్లలు జ్ఞాపకం ఉంచుకుంటారు, కాని వారు ఎక్కువగా గుర్తుపెట్టుకునేది మన స్వభావ లక్షణాలు. గత పాఠంలో ప్రస్తావించబడిన ఆలోచనను మనం మనస్సున నాటించగలిగినట్టయితే, మనం విజయం సాధించినట్టు భావించుకోవచ్చు: "మనం ఏమైయున్నామో దాన్నిబట్టి మనం చేసేవి చేస్తాం – మనం ఏమి నమ్ముతామో దానిబట్టి మనం అదే అయ్యున్నాం."

## దాన్ని జీవించు (6:8, 9)

దైవికమైన కట్టడులను మోషే ఇశ్రాయేలీయులకు ఉపదేశించినమీదట, మోషే యిలా అన్నాడు, "అవి నీ కన్నుల నడుమ బాసికమువలె ఉండవలెను. నీ యింటి ద్వార బంధములమీదను నీ గవునులమీదను వాటిని వ్రాయవలెను" (8, 9 వచనాలు).

సమయం గడిచిన మీదట, "రక్ష రేకులు" అని పిలువబడే చిన్న పెట్టెలను యూదులు తయారు చేసికో మొదలుపెట్టారు.[13] కొన్ని ఉత్సవాలలో ఉపయోగించుకునే ఒక రకమైన అదృష్ట తాయెత్తులవంటివి చేతిమీద చిన్న పెట్టెను పెట్టి దాన్ని చుట్టు బంధిస్తారు, చేయి మడచినప్పుడు, అది గుండె వద్దకు వస్తుంది. ఆలాటి పెట్టెను లలాటము మీద కూడ కట్టుకుంటారు. ఈ పెట్టెల మీద హెబ్రీ అక్షరాలు ఏర్పడేలా కట్ట కట్టబడుతుంది. అటు తరువాత, వారి యిండ్ల గడప కమ్ములమీద వాటిని పెడతారు. ఆచార సిద్ధమైన యూదులు నేటికిని ఆ పని చేస్తారు. ఆ పెట్టిలో ద్వితీయోపదేశకాండం 6నుండి మాటలు చిన్న పేపరు మీద (యింకా యితర మాటలు) హెబ్రీలో వ్రాసిపెడతారు. సదాచారము గల యూదుడు (Mezuzah అని పిలువబడే) దాన్ని దాటే ప్రతిసారి ఆ పెట్టెను తాకి, తన వ్రేళ్లను ముద్దు పెట్టుకొని హెబ్రీ భాషలో కీర్తన 121:8ని వల్లిస్తాడు: "ఇది మొదలుకొని నిరంతరము నీ రాకపోకలయందు యెహోవా నిన్ను కాపాడును."

దేవుని మనస్సులో ఉన్నది అదేనా? లేఖనం ఉన్న కాగితాన్ని వెంట తీసికొని వెళ్లడంలో గాని, గృహములో గుర్తుచేసే ఆలాటివి ఉంచుకున్నా నిశ్చయంగా ఏ తప్పు లేదు. "3×5" కార్డుల మీద లేఖనాలు వ్రాయబడిన కార్డులు తమవెంట తీసికొని వెళ్లే మనుష్యులను నేనెరుగుదును. కిటికీల మీద, రిఫ్రిజిరేటర్ తలుపుల మీద ఆయా చోట్ల "బైబిలు లేఖనాలను వ్రాసి" ఉంచుకునే స్త్రీ పురుషులను నేనెరుగుదును. అయితే చిన్న పెట్టెలను తయారు చేసి ప్రతి చోట తగిలించుమని ద్వితీయోపదేశకాండము 6:8, 9 ఇశ్రాయేలీయులను శాశించిందనే విషయాన్ని నేను సందేహిస్తాను. అలా అక్షరార్థం చేసిన పరిస్థితిని ప్రభువైన యేసు మత్తయి 23:5లో అపహసించారు: "మనుష్యులకు

కనబడు నిమిత్తము తమ పనులన్నియు చేయుదురు; తమ రక్షరేకులు వెడల్పుగాను తమ చెంగులు పెద్దవిగాను [పరిసయ్యులు] చేయుదురు." "మా పెట్టెలు మీ పెట్టెలకంటే పెద్దవి మరియు మా చర్మపు కట్లు మీవాటికంటె వెడల్పైనవి గనుక మేము మీకంటె ఎక్కువ భక్తిగలవారము" అని పరిసయ్యులు అతిశయిస్తున్నట్టున్నారు.

అయితే, 8, 9 వచనాలలో చర్చింపబడిన దైవ సత్యాలు మన వ్యక్తిత్వంలోనే భాగమై ఉండాలని దేవుడు చెప్పుట లేదా? "మన చేతుల మీద వాటిని కట్టుకోవాలి," చేయి పని చేసిన ప్రతిసారి దేవుడు సూచించిన రీతిలో అది ఆడుతూ ఉండాలి. వాటిని "మన లలాటముల మీద కట్టుకోవాలి." మనం ఆలోచించే ప్రతిసారి, దేవుడు కోరిన విధంగా మనం ఆలోచించునట్లు "మన గడప కమ్ములకు వాటిని కట్టాలి" – దేవుని కట్టడలతో మన యిల్లు నింపబడునట్లు!

పిల్లలను పెంచడంలో దేవుని ఏర్పాటు తలిదండ్రుల మాదిరితో ఆరంభమై తల్లి/తండ్రి మాదిరితో అంతమౌతుంది. ఈ మాదిరి "గొడ్డలి యొక్క బరువై నరికే ఉంచుకో [తల్లి/తండ్రి ఉపదేశానికి] శక్తినిస్తుంది."[14] Bruce Narramore యిలా అన్నాడు: "మరి యే యితర మూలము కంటెను పిల్లలు మన ప్రవర్తననుండి ఎక్కువగా నేర్చుకుంటారు."[15] Charles Swindoll ఈ విధంగా అంటున్నాడు: "తలిదండ్రుల వేలి ముద్రలు వారి పిల్లల జీవితాలన్నిటిమీద రుద్దబడ్డాయి."[16] James Dobson ఈ సామెతను కోట్ చేశాడు: పిల్లలు అనుసరించే అడుగుజాడలు ఎక్కువవరకు తాము దాచామని తలిదండ్రులు తలంచినవే."[17]

"వానర చేష్ట" అనే ఉక్తిని నీవు వినియుండవచ్చు. Dr. Logan Wright దీన్ని "కోతి సూత్రం" అని పిలిచి, ఇది కోతులకు, పిల్లలకు కూడ వర్తిస్తుందన్నాడు:

> ఎండిన ద్రాక్షాపండు తీసికొనడానికి పెట్టిని తెరిచేలా ఒక కోతికి తర్ఫీదు యివ్వబడింది. ఈ ప్రదర్శనను యితర కోతులు చూచాయి ఆలాటి సమస్య వద్ద వాటికి అవకాశమియ్యబడింది. అనేక సంఘటనలలో కోతులు త్వరగా పెట్టి తెరచి ఎండిన ద్రాక్షలు తీశాయి. అదే సమయంలో పరిష్కారాన్ని చూడనవకాశము లేని కోతులు అంత త్వరగా చేయలేకపోయాయి. పిల్లలతో జరిగిన పరిశోధనలు ఆలాటి ఫలితాలనే యిచ్చింది.
>
> ఒక స్టడీలో, పిల్లలు ఆట వస్తువులతో ఆడుకొంటుండగా, వయస్సు వచ్చినవాడు పెద్దరకపు బోబో బొమ్మను కొట్టాడు. ఆ బొమ్మతో ఆడే అవకాశం పిల్లలకు వచ్చినప్పుడు, వారు దానితో ఆడడం మాత్రమే గాక పెద్దవాళ్లు ఏమి పనులు చేశారో వారు కూడ దానితో ఆలాగే ఆడారు. పెద్దవారు ఏ రకమైన పనులు చేశారో వారు కూడ ఆలాగే చేశారు: వారు దానిమీద కూర్చున్నారు, దాన్ని తన్నారు; గాలిలోనికి దాన్ని ఎగుర వేశారు, అలా చేస్తుండగా, పెద్దవారు చేసిన కామెంట్స్ మాత్రమే చేశారు.[18]

మనం గుర్తించకపోయినా గుర్తించినా, తలిదండ్రులుగా – మనం చేసే పనులవలన, మనం చెప్పే మాటలవలన, మనం ఏమైయున్నామో దానివలన – అన్ని వేళలా మనం ఉపదేశిస్తున్నాం. మనం ఎవరి సొత్తునైనా తటాలున పాడుచేస్తే పాడు చేయడంలో గల మన బాధ్యతనంగీకరించకుండా జారుకుంటే, సువర్ణ సూత్రంపై మనం పాఠాన్ని ఉపదేశిస్తున్నాం (మత్తయి 7:12).[19] మన ఆదాయపు పన్నును ఎలా మోసం చేశామో

లేదా వ్యాపారపు లావాదేవీలలో మరొకని మీద మనం ఎలా ఆధిక్యతను సాధించామో అనేవాటిని డంబముగా చెప్పుకున్నట్టయితే, యథార్థతపై పాఠాన్ని ఉపదేశించాం (2 కొరింథీయులకు 8:21). మనం ఆరాధనకు హాజరు కాకుంటే లేదా యిష్టం లేనట్టు హాజరైతే, మనం సంఘ హాజరు విషయంలో పాఠం నేర్పుతున్నాం (హెబ్రీయులకు 10:25). అధికారులు ఎవరూ చూడలేదని మనం చట్టాలకు అవిధేయులమైతే, పౌరత్వం మీద మనం పాఠం నేర్పుతున్నాం (రోమా 13:1).

జీవితంలో బహు విలువైన పాఠాలు మన మాదిరి ద్వారా మనం మన పిల్లలకు ఉపదేశిస్తాం: సంఘర్షణలను ఎలా విడదీయ్యాలో, నిరాశలను, నిస్పృహలను ఎలా ఎదుర్కోవాలో, విసుగుతో, కోపంతో ఎలా డీల్ చేయాలో, డ్రగ్స్‌మీద ఆధారపడకుండ జీవిత సమస్యలను ఎలా ఎదుర్కోవాలో ఉద్వేగాన్ని ఎలా వ్యక్తపరచాలో వంటి మహా విలువైన పాఠాలను మనం ఉపదేశిస్తాం.

"వారెలా జీవిస్తారో పిల్లలు దాన్ని నేర్చుకుంటారు" అనేదానితో నీకు పరిచయం ఉండవచ్చు, కాని దాన్ని తిరిగి చెప్పడం యోగ్యమైయుంటుంది:

> బిడ్డ విమర్శతో జీవించితే, తప్పుపట్ట నేర్చుకుంటాడు.
> బిడ్డ వ్యతిరేకతతో జీవిస్తుంటే, యుద్ధం చేయ నేర్చుకుంటాడు.
> బిడ్డ భయంతో జీవించితే, దిగులుచెంద నేర్చుకుంటాడు.
> బిడ్డ దయతో నివసిస్తే, తనకొరకు తాను విచారింప నేర్చుకుంటాడు.
> బిడ్డ అసూయతో జీవిస్తే, దోషిగా ఫీలవ్వడం నేర్చుకుంటాడు.
> బిడ్డ ప్రోత్సాహముతో జీవిస్తే, ధైర్యాన్ని నేర్చుకుంటాడు.
> బిడ్డ సహనముతో నివసిస్తే, ఓర్పును నేర్చుకుంటాడు.
> బిడ్డ స్తుతితో నివసిస్తే, విలువను తెలిసికొన నేర్చుకుంటాడు.
> బిడ్డ అంగీకారంతో జీవించితే, ప్రేమను నేర్చుకుంటాడు.
> బిడ్డ అనుమతితో జీవిస్తే, తన్నుతాను యిష్టపడనేర్చుకుంటాడు.
> బిడ్డ గుర్తింపుతో జీవిస్తే, గమ్యం కలిగియుండ మంచిదని నేర్చుకుంటాడు.
> బిడ్డ సరళ ప్రవర్తనతో నివసిస్తే, న్యాయమంటే ఏదో నేర్చుకుంటాడు.
> బిడ్డ యథార్థతతో జీవిస్తే, సత్యమేదో నేర్చుకుంటాడు.
> బిడ్డ భద్రతతో నివసిస్తే, తనయందును తన చుట్టునున్నవారియందును నమ్మకం కలిగియుండ నేర్చుకుంటాడు.
> బిడ్డ స్నేహ భావంతో నివసిస్తే, లోకం నివసించడానికి రమ్యమైన స్థలమని అతడు నేర్చుకుంటాడు.[20]

మన పిల్లలు మన జీవితాల ద్వారా ప్రభావితం చేయబడడం మాత్రమే కాదు – ఆ ప్రభావం మంచికి గాని, చెడ్డకుగాని పని చేస్తునే ఉంటుంది. నిర్గమకాండము 20:4-6లో ఒక గంభీరమైన సత్యాన్ని కనుగొంటాం: మనం ఏమి చేయకూడదో, ఆరాధించ కూడదో అనే విషయాలను నొక్కి చెప్పిన తరువాత, దేవుడు "తన్ను ద్వేషించువారి విషయంలో మూడు నాలుగు తరములవరకు, తండ్రుల దోషమును కుమారుల మీదికి రప్పించుచు" (5 వ.). తండ్రుల దోషమును "మూడు, నాలుగు తరములవరకు" శిక్షింతునని దేవుడు ఎందుకు అన్నాడు? ఎందుకంటే, తండ్రుల ప్రభావం అంతవరకు కొనసాగుతుంది గనుక! ఇది నిజమని అనేక "పరిశోధనలు" చూపించాయి. అయితే

సాంఘీక శాస్త్రవేత్తలు దీన్ని కనుగొనడానికి ఎంతో ముందే బైబిలు దీన్ని బోధించింది. ఇక్కడ ఒక ఉదాహరణ ఉంది: పలు సందర్భాలలో, అబ్రాహాము తన ప్రాణాన్ని కాపాడుకొనడానికి అబద్ధమాడాడు (ఆదికాండము 12:10–13; 20:1–5). తరువాత, అతని కుమారుడైన ఇస్సాకు దాదాపు ఆలాటి అబద్ధాన్నే చెప్పాడు (ఆదికాండము 26:6–11). అబ్రాహాము మనుమ సంతతిలో (మూడవ తరం) యాకోబు ఉన్నాడు. అతడు "మోసగాడు" అన్నట్టు లేదా "యుక్తిగలవాడని" తెలియబడ్డాడని (రచయిత) అంటాడు (ఆదికాండము 27:1–19). యాకోబు ముసలివాడైనప్పుడు, అతని కుమారులు (నాల్గవ తరం) ఏమి చేశారో ఊహించు? వారు తమ తండ్రితో అబద్ధమాడి అతని మోసగించారు (ఆదికాండము 37).[21]

## ముగింపు

మన పిల్లలు దేవుని మార్గాన్ని అనుసరించాలని మనం కోరుకుంటే, మనం దాన్ని నమ్మాలి, ఉపదేశించాలి, జీవించాలని ద్వితీయోపదేశకాండము 6:4–9 బోధిస్తుంది. స్థిరమైన జీవితాలు, యథార్థమైన జీవితాలు అధికార పూర్వకమైన జీవితాలు జీవించాలని నొక్కి చెప్ప ప్రయత్నించాం. "తల్లిదండ్రుల మాదిరి అనే ఆయిల్ (నూనె) తల్లిదండ్రుల ఉపదేశపు రాపిడిని లేక ఒత్తిడిని తొలిగింప సహాయపడుతుందని ఎవరో ఒకరన్నారు."

"మూర్ఖమైన వక్ర జనము మధ్య" మన పిల్లలు జీవ "జ్యోతులుగా" వెలిగేలా ఉపదేశించడం కంటె ఎక్కువైన సవాలును నేను ఊహించలేను (ఫిలిప్పీయులకు 2:15) ప్రతి తల్లి/తండ్రితో దేవుడు ఉండును గాక![22]

సూచనలు

[1]ఫిలిప్పీయులకు 4:13 చూడు. [2]"Deuteronomy" అంటే అక్షరాల "రెండవ చట్టము" అని అర్థమిస్తుంది – కాని "ధర్మశాస్త్రాన్ని రెండవమారు ఉపదేశించడం" అయ్యింది. [3]పిల్లలను పెంచడాన్ని గురించిన క్లాసును నేను తీసుకుంటున్నప్పుడు, అందుకు ఉపయోగపడే పూర్వ అంశాలన్నీ పాత నిబంధననుండి లభ్యం అవుతాయి: ద్వితీయోపదేశ కాండము 6, సామెతలు 22. క్రొత్త నిబంధనకు తిరిగి వచ్చి ఎఫెసీయులకు 6 మరియు కొలొస్సయులకు 3కి వెళ్లతాను. ఈ ప్రతిలో మనకు రెండు పాఠాలకు మాత్రమే స్థానముంది. [4]ప్రయోజనకరమైన కార్యకలాపాలను నీవు పేర్కొనవచ్చు. మా దేశంలో అయితే బైబిలు క్యాంప్స్, క్రైస్తవ పాఠశాలలు, మొదలగువాటిని పేర్కొంటాం. [5]ఆలాటి రాత్రి మంచి అభ్యాసాన్ని యిస్తుంది. కుటుంబ విలువలను వ్రాసి పిల్లలచేత వాటిని కంఠస్థం చేయించాలని James Dobson సలహా యిస్తాడు. [6]మీరున్న స్థలం అనుకూలమైనదైతే, మీకు "ఒంటి కన్ను సమయ చోరుడు" అన్న విషయాన్ని గురించిన హెచ్చరికను గ్రహించవలసి ఉంటారు. టి.వి. సెట్టు: టి.వి. ముందు కూర్చుని తినడం వల్ల ఒకరితో ఒకరు సంప్రదించుకోడం కుదరదు, మరియు బోధించే ఏ అవకాశము ఉండదు. [7]సువార్త పాటలు పాడడానికి యిది నా కుటుంబానికి యిష్టమైన సమయం. [8]నేను ఆమెను పడకలో వేసేటప్పుడు నా చిన్న కుమార్తెతో నేను దీర్ఘంగా మాటాడిన సంగతులు గుర్తువస్తాయి. ఎందుకంటె ఆమె నిద్రపోడానికి సిద్ధంగా లేకపోవడం ఒక కారణమైయుంటుంది. అయితే విషయాలు చెప్పడానికి అది మంచి అనుకూల సమయమే. [9]ఏ సమయంలోనైనా అన్ని సమయాల్లో మా తల్లి ఉపదేశించిన గతిని చెప్పాను. [10]*Happiness in the Home,* Harold Hazelip (Grand Rapids, Mich.: Baker Book House, 1985), 35. దేవుని గూర్చి మాట్లాడడానికి ప్రకృతి గొప్ప ఆరంభ స్థలమైయుంది (కీర్తనలు 19:1, 2; సామెతలు 6:6; 30:18, 19, 26–28; మత్తయి 6:19, 20, 26, 28, 30; 7:6, 16–20; 10:29; 13:1–9, 24–30; లూకా 15:3–7). "దీన్ని చేసిందెవరు?"

అని పిల్లలు సహజంగా అడుగుతారు.

[11]Bruce Narramore, *Parenting With Love & Limits* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1979), 64. [12]"Imprinting" సూత్రంతో శాస్త్రవేత్తలు బహుగా ఒప్పింపబడ్డారు. వైద్యులు అనేకులు క్రొత్తగా పుట్టిన శిశువులను సాధ్యమైనంత త్వరగా తల్లి చేతుల్లో పెడతారు. (దీన్ని తరచుగా "bonding" అని పిలుస్తారు.) [13]"కాపుదల" అని అర్థమిచ్చే గ్రీకు పదంనుండి "Phylactery" అనేది వచ్చింది. తమ బలమైన చేతితో ఇశ్రాయేలీయులను ఐగుప్తునుండి దేవుడు వెలుపలికి తెచ్చాడన్న సత్యం వారి చేతుల మీదను లలాటముల మీదను "రక్ష రేకులుగా" (కాపుదలగా) కట్టుకోవాలి. ("Phylacteries" అనేదానికి బదులు; నిర్గమకాండము 13:16 KJVలో "frontlets" ఉంది). ఈ సత్యం మీద ఆధారపడిన విశ్వాసము వారిని నడిపించి కాపాడుతుంది; చిన్న పెట్టెలు వారి దేహాలకు కట్టుకొనడానికి దీనితో సంబంధం లేదు. [14]మాదిరి ద్వారా ఉపదేశించడానికి పౌలు జీవితం ఉదాహరణయైయుంది (ఫిలిప్పీయులకు 4:9 చూడు). [15]Bruce Narramore, *Help! I'm a Parent* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1972), 60. [6]Charles Swindoll, *You and Your Child* (New York: Thomas Nelson Publishers, 1977), 87. [17]Quoted in James Dobson, *The Strong-Willed Child* (Wheaton, Ill.: Tyndale House Publishers, 1978), 56. [18]Logan Wright, *Parent Power: A Guide to Responsible Childrearing* (New York: Psychological Dimensions, 1978), 32. [19]ఇక్కడ యివ్వబడిన పాఠాలు *తప్పుగా* ఉన్నవి – ఉదాహరణలు చెడ్డవి. అవసరమైతే వీటిని యింకా తేటగా చేయవచ్చు. [20]తెలియబడని గ్రంథకర్త. Quoted by Carl Brecheen and Paul Faulkner, *What Every Family Needs or Whatever Happened to Mom, Dad, & the Kids?* (Austin, Tex.: Sweet Publishing Co., 1979), 147.

[21]మరొక వ్యతిరేకమైన ఉదాహరణ యరోబాము. ఇశ్రాయేలు రాజుల దినవృత్తాంతాలలో – ఇశ్రాయేలు రాజులు "యరోబాము పాపమును అనుసరించి నడిచిరని" 21 సార్లు మనం చదువుతాం. [22]ఈ పాఠం ప్రసంగంగా ఉపయోగించితే, ఫుట్‌నోట్ 7 చూడు. ఆహ్వానానికి సలహాలివ్వబడ్డాయి. [23]నిర్గమకాండము 12:7–13; 13:3–10 చూడు. [24]నిర్గమకాండము 13:11–13 చూడు.